ప్రజాశక్తి
ఆదివారం 17 మార్చి 2024 | 5 | కర్నూలు

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ సృజన

మోగిన ఎన్నికల నగరా

- మే 13న పోలింగ్
- జూన్ 4న ఓట్ల లెక్కింపు

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికలకు నగారా మోగింది. కేంద్ర ఎన్నికల సంఘం ఎన్నికల తేదీలను ప్రకటించింది. మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు...

కేంద్ర ఎన్నికల సంఘం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల తేదీలను అధికారికంగా శనివారం ప్రకటించింది. దీంతో ఎన్నికలకు నగారా మోగింది. ఎపిలో మే 13న ఎన్నికల పోలింగ్ నిర్వహించనున్నారు. జూన్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఏప్రిల్ 18న అధికారిక నోటిఫికేషన్ విడుదల కానుంది. ఆ రోజు నుంచి నామినేషన్లను స్వీకరించనున్నారు. నామినేషన్ల స్వీకరణకు ఏప్రిల్ 15 చివరి తేదీగా నిర్ణయించారు. ఏప్రిల్ 26న నామినేషన్ల పరిశీలన నిర్వహించనున్నారు. అభ్యర్థుల ఉపసంహరణకు గడువు ఏప్రిల్ 29గా ప్రకటించింది. ఎన్నికల షెడ్యూల్ రావడంతో శనివారం నుంచే ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చింది. ప్రభుత్వ అధికారిక కార్యక్రమాలకు ఈ కోడ్ వర్తించనుంది. రాజకీయ పార్టీలు, నేతలు ఎలక్షన్ కోడ్‌ను తప్పనిసరిగా పాటించాలని, ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కేంద్ర ఎన్నికల సంఘం స్పష్టం చేసింది.

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా 33,86,885 మంది ఓటర్లున్నారు. అందులో పురుష ఓటర్లు 16,68,310, మహిళా ఓటర్లు 17,18,001 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 574 మంది ఉన్నారు. అయితే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చూసుకుంటే పురుష ఓటర్ల కంటే 49,691 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 20,14,7954 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 9,94,885 మంది ఉండగా మహిళా ఓటర్లు 10,19,597 మంది ఉన్నారు. ఇక థర్డ్ జెండర్ ఓటర్లు 312 మంది ఉన్నారు. అందులో 24,712 మంది మహిళా ఓటర్లు అధికంగా ఉన్నారు. నంద్యాల జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్లు 13,72,091 మంది ఉన్నారు. అందులో పురుష ఓటర్లు 6,73,425 మంది ఉండగా, మహిళా ఓటర్లు 6,98,404 మంది ఉన్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు 262 మంది ఉన్నారు. జిల్లా వ్యాప్తంగా పురుష ఓటర్ల కంటే మహిళా ఓటర్లు 24,979 మంది అధికంగా ఉన్నారు.

నియోజకవర్గాల వారీగా ఇలా..

కర్నూలు నియోజకవర్గంలో మొత్తం 2,70,942 మంది ఓటర్లున్నారు. పాణ్యం నియోజకవర్గంలో 3,22,494 మంది ఓటర్లున్నారు. పత్తికొండ నియోజక వర్గంలో 2,19,639 మంది ఓటర్లున్నారు. కోడుమూరు నియోజకవర్గంలో మొత్తం 2,41,767 మంది ఓటర్లున్నారు. ఎమ్మిగనూరు నియోజకవర్గంలో మొత్తం 2,43,067 మంది ఓటర్లున్నారు. మంత్రాలయం నియోజకవర్గంలో మొత్తం 2,05,429 మంది ఓటర్లున్నారు. ఆదోని నియోజకవర్గంలో మొత్తం 2,57,529 మంది ఓటర్లున్నారు. ఆలూరు నియోజకవర్గంలో మొత్తం 2,53,927 మంది ఓటర్లున్నారు. ఆళ్లగడ్డ నియోజకవర్గంలో 2,30,914 మంది ఓటర్లున్నారు. శ్రీశైలం నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 1,93,962 మంది ఉన్నారు. నందికొట్కూరు నియోజకవర్గంలో మొత్తం 2,16,559 మంది ఓటర్లున్నారు. నంద్యాల నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,67,645 మంది ఓటర్లున్నారు. బనగానపల్లె నియోజక వర్గంలో మొత్తం ఓటర్లు 2,38,900 మంది ఉన్నారు. డోన్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్లు 2,24,111 మంది ఉన్నారు.

ఎన్నికల నియమావళి అమలు

- జిల్లా కలెక్టర్ సృజన

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టర్

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు జిల్లాలో ఎన్నికల ప్రవర్తనా నియమావళిని కచ్చితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన అధికారులను ఆదేశించారు. కర్నూలు జిల్లాలో నేటి నుండే ఎన్నికల నియమాళి అమల్లో ఉంటుందని పేర్కొన్నారు. శనివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన జిల్లా ఎస్‌పి జి. కష్ణ కాంత్‌తో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూలు ప్రకటించినందున ప్రభుత్వ ఆస్తులపై గల అన్ని రకాల వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు, హోర్డింగులు, బ్యానర్లు, జెండాలు వంటివన్నీ తొలగించాలన్నారు. వివిధ పబ్లిక్ ఆస్తులు అనగా బహిరంగ ప్రదేశాలు, బస్ స్టాండ్‌లు,రైల్వే స్టేషన్లు, రైల్వే, రోడ్డు వంతెనలు, ప్రభుత్వ బస్సులు, విద్యుత్ స్తంభాలు, మున్సిపల్ సమావేశ ప్రదేశాల్లోని అన్ని రకాల రాజకీయ పరమైన అడ్వర్‌టైజ్‌మెంట్లు, వాల్ రైటింగులు, పోస్టర్లు, కటౌట్లు వంటివన్నీటినీ తీసివేయాలని ఆదేశాలు జారీ చేశామన్నారు. జిల్లాలో ప్రభుత్వ వెబ్ సైట్‌లో ఉండే ప్రజా ప్రతినిధులు, రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫోటోలను తొలగించాలన్నారు. సివిల్ వర్క్స్ ఏవి మొదలుపెట్టారో, ఇంకా ఏవి మొదలుపెట్టలేదనే వివరాలతో కూడిన నివేదికలను సిద్ధం చేసి సమర్పించాలని అన్ని సివిల్ శాఖల విభాగాల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. పైలట్ కార్లు, ప్రభుత్వ అతిథి గృహాల్లో వసతి లాంటి సదుపాయం రాజకీయ పార్టీల ప్రతినిధులకు ఎవ్వరికీ కల్పించబడదన్నారు.. ఎన్నికల ప్రచారాలలో, ర్యాలీలలో, సమావేశాల్లో గాని ప్రభుత్వ ఉద్యోగులు, కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన కూడదన్నారు.

అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలకు సంబంధించి, ఇంకా కొన్ని పోలింగ్ కేంద్రాలలో బయట ఇసుక, కంకర, ఇటుకలు, పనికిరాని సామాగ్రి లాంటివి ఉంచడం జరిగిందన్నారు. ఒక డ్రైవ్ లాగా నిర్వహించి మూడు రోజులలో క్లియరెన్స్ చేశామని సర్టిఫై చేసి సంబంధిత నోడల్ అధికారులు పంపించాలన్నారు. అదే విధంగా క్లియరెన్స్ చేసిన ప్రతి పోలింగ్ కేంద్రం ఫోటోను పంపించాలని, పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాల సౌకర్యాలు కల్పించారా? లేదా? అనే దాని మీద మరల ఒక్కసారి అన్ని పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేయడం జరిగిందనే విషయాన్ని కూడా 3 రోజుల్లో సర్టిఫై చేసి పంపాలన్నారు. వల్నరబిలిటీ మ్యాపింగ్ ఫార్మాట్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాలలిస్ట్, సెక్టార్ మ్యాప్స్ వెంటనే పంపాలని రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, మునిసిపల్ కమిషనర్ భార్గవ్ తేజ, ఆదోని సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, కర్నూలు ఆర్‌డిఒ శేషి ఒడ్డి, పత్తికొండ ఆర్‌డిఒ రామలక్ష్మి, జడ్‌పి సిఇఒ నాసర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థులు ఖరారు

- ఎంపీ అభ్యర్థులుగా రామయ్య, బ్రహ్మానందరెడ్డి
- ఎమ్మెల్యే అభ్యర్థుల్లో అధికంగా సిట్టింగ్‌లకే ఛాన్స్

ప్రజాశక్తి-కర్నూలు ప్రతినిధి

వైసిపి అభ్యర్థులను ఆ పార్టీ అధిష్టానం ఖరారు చేసింది. ఆ పార్టీ అధినేత వైఎస్.జగన్ మోహన్ రెడ్డి శనివారం ఇడుపులపాయలో వైసిపి తరపున పోటీ చేసే ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల జాబితాను విడుదల చేశారు. కర్నూలు ఎంపీ అభ్యర్థిగా బివై.రామయ్యను, నంద్యాల ఎంపీ అభ్యర్థిగా పోచా బ్రహ్మానందరెడ్డిని ప్రకటించారు. ఎమ్మెల్యే అభ్యర్థుల్లో అధికంగా సిట్టింగ్‌లకే ఛాన్స్ ఇచ్చారు. కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ ఆదిమూలపు సతీష్‌ను, ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.సాయి ప్రసాద్ రెడ్డిని, కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎఎండి.ఇంతియాజ్‌ను, మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థిగా వై.బాలనాగిరెడ్డిని, ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బుట్టా రేణుకను, పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా కంగాటి శ్రీదేవిని, ఆలూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా బుసినే విరూపాక్షి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ దారా సుధీర్‌ను ప్రకటించారు. బనగానపల్లె ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటసాని రామిరెడ్డిని, ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అభ్యర్థిగా గంగుల బ్రిజేంద్రారెడ్డిని, నంద్యాల ఎమ్మెల్యే అభ్యర్థిగా శింగారెడ్డి రవి చంద్రకిషోర్ రెడ్డిని, పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థిగా కాటసాని రాంభూపాల్ రెడ్డిని, డోన్ ఎమ్మెల్యే అభ్యర్థిగా బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డిని, శ్రీశైలం ఎమ్మెల్యే అభ్యర్థిగా శిల్పా చక్రపాణిరెడ్డిని ప్రకటించారు. కోడుమూరు, కర్నూలు, ఎమ్మిగనూరు, ఆలూరు, నందికొట్కూరు మినహా అన్ని ప్రాంతాల్లోనూ సిట్టింగ్ ఎమ్మెల్యేలకే టికెట్లను కేటాయించారు.

బివై.రామయ్య
కర్నూలు ఎంపీ అభ్యర్థి

ఎఎండి.ఇంతియాజ్
కర్నూలు ఎమ్మెల్యే అభ్యర్థి

బాల నాగిరెడ్డి
మంత్రాలయం ఎమ్మెల్యే అభ్యర్థి

ఆదిమూలపు సతీష్
కోడుమూరు ఎమ్మెల్యే అభ్యర్థి

బుట్టా రేణుక
ఎమ్మిగనూరు ఎమ్మెల్యే అభ్యర్థి

కంగాటి శ్రీదేవి
పత్తికొండ ఎమ్మెల్యే అభ్యర్థి

సాయి ప్రసాద్ రెడ్డి
ఆదోని ఎమ్మెల్యే అభ్యర్థి

కాటసాని రాంభూపాల్ రెడ్డి
పాణ్యం ఎమ్మెల్యే అభ్యర్థి

గ్రూప్ 1 పకడ్బందీగా నిర్వహించాలి

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

గ్రూప్-1 పరీక్షలకు సంబంధించి ఈనెల 17న జరగనున్న ప్రిలిమ్స్ పరీక్షలను పటిష్టమైన ఏర్పాట్లు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర జవహర్ రెడ్డి ఆదేశించారు. శనివారం వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై అన్ని జిల్లాల జిల్లా కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డాక్టర్ జవహర్ రెడ్డి సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ ఈనెల 17న ఆదివారం నిర్వహించే ఎపిపిఎస్‌సి గ్రూపు-1స్క్రీనింగ్ పరీక్షకు (ప్రిలిమ్స్) విస్తృతమైన ఏర్పాట్లు చేశామన్నారు. రూమ్ ఏర్పాటు చేసుకోవాలన్నారు. తాగు నీటి ఎద్దడి లేకుండా చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి.సృజన సిఎస్ కు వివరించారు. ఈ రోజు నుండి 8 ప్రాంతాలకు నీటి సరఫరా చేస్తున్నామని, అదే విధంగా రానున్న వేసవిలో కూడా నీటి సమస్య పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని సిఎస్ పేర్కొన్నారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ నారపురెడ్డి మౌర్య, డిఆర్ఒ మధుసూదన్ రావు, జిల్లా పరిషత్ సిఇఒ నాసర రెడ్డి, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

మీడియాపై దాడులు అరికట్టాలి

ఎపిడబ్ల్యుజెఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

రాష్ట్రంలో దేశంలో రోజురోజుకు మీడియాపై దాడులు పెరుగుతున్నాయని రాష్ట్రఅధ్యక్షుడు వెంకట్రావు అన్నారు. మీడియాకు సంకెళ్లు వేస్తున్నారని, వాస్తవాలు రాస్తే జర్నలిస్టులపై, వాటి కార్యాలయాలపై దాడులు చేస్తున్నారని, ఇలాంటి చర్యలు మంచిది కాదన్నారు. ఈ దాడులకు నిరసనగా ఎపిడబ్ల్యుజెఎఫ్ ఆధ్వర్యంలో కర్నూలు కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి మద్దిలేటి , రాష్ట్ర నాయకులు గోరంట్లప్ప, జిల్లా కన్వీనర్ కె.నాగేంద్ర, నియోజకవర్గాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ ఎదుట నిరసన చేస్తున్న పాత్రికేయులు

టిడిపిలో చేరిన వెంకటరామరాజు

ప్రజాశక్తి - కర్నూలు జిల్లాపరిషత్

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఎన్. వెంకట రామరాజు శనివారం ఉండవల్లిలో టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు నివాసంలో, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సమక్షంలో టిడిపిలో చేరినట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వెంకట రామరాజు మాట్లాడుతూ తాను 2012 నుంచి బ్రాహ్మణ జాతి శ్రేయస్సు కోసం, బ్రాహ్మణ జాతి హక్కుల కోసం రాష్ట్రం మొత్తం పర్యటించి అన్ని జిల్లాలలో జిల్లా బ్రాహ్మణ సంఘాలను ఏర్పాటుచేసి ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సమాఖ్య (రి. నెం.21/2015) రాష్ట్ర సంఘాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోసించామన్నారు. తరువాత సంస్థ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షునిగా, ప్రస్తుతానికి రాష్ట్ర అధ్యక్షుడిగా పనిచేస్తూ బ్రాహ్మణ జాతి మనుగడకు కృషి చేస్తున్నామన్నారు. నారా చంద్రబాబు నాయుడు బ్రాహ్మణ జాతికి ఇచ్చిన హామీ మేరకు టిడిపిలో చేరినట్లు ఆయన తెలిపారు.

ఎన్నికల కోడ్ ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి-పత్తికొండ

సార్వత్రిక ఎన్నికల్లో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించిన వారిపై చట్టమైన చర్యలు తీసుకుంటామని పత్తికొండ ఆర్‌డిఒ నీలపు రామలక్ష్మి అన్నారు. శనివారం ఆర్‌డిఒ కార్యాలయంలో పత్రికా విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, ఎంసిసి బృందాలు రంగంలోకి దిగారన్నారు. రూ. 20,000 కంటే ఎక్కువ నగదును తీసుకువెళ్లే ఎవరైనా సరైన రసీదులు, బిల్లులను కలిగి ఉండాలని, అవి లెకపోతే ఉల్లంఘున కిందకు వస్తాయన్నారు. ప్రభుత్వ కార్యాలయాల పరిసరాల్లో, ప్రజాప్రతినిధులకు సంబంధించిన హోర్డింగ్‌లు, ఫ్లెక్సీలు, బ్యానర్లు, ఫొటోలు అన్నీ తొలగించారు.ఎపిక్ కార్డుల పంపిణీ జరుగుతోందన్నారు. ఎపిక్ కార్డ్ ఐడిని తెలుసుకునేందుకు ఆర్‌డిఒ కార్యాలయంలో ఓటర్ హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామన్నారు. ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1950 వార్తా పత్రికలకు విజ్ఞప్తి హింసకు దారితీసే నకిలీ వార్తలను రాయొద్దన్నారు. ఓటింగ్‌పై ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని అన్నారు.

మోడల్ పోలింగ్ స్టేషన్ల తనిఖీ

ప్రజాశక్తి- కర్నూలు కార్పొరేషన్

సార్వత్రిక ఎన్నికలు-2024 కోసం ప్రత్యేక పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయుటకు, ప్రతిపాదించబడిన 5 పోలింగ్ స్టేషన్లను (మోడల్ పోలింగ్ స్టేషన్, మహిళలచే నిర్వహించబడే పోలింగ్ స్టేషన్, యువత నిర్వహించే పోలింగ్ స్టేషన్, రెండు పిడబ్ల్యుడి నిర్వహించే పోలింగ్ స్టేషన్లు), ఇంజినీర్లతో కలసి 137 కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి కర్నూల్ నగరపాలక కమిషనర్ ఎ.భార్గవ్ తేజ తనిఖీ చేశారు.

సిఎఎపై ఆగ్రహం

ప్రజాశక్తి - కర్నూలు ప్రతినిధి

ఎన్నికలు సమీపిస్తున్న వేళ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం వివాదాస్పద పౌరసత్వ సవరణ చట్టాన్ని (సిఎఎ) మళ్లీ తెరపైకి తెచ్చింది. చట్టం అమలుకు నిబంధనలను కేంద్రం హోం మంత్రిత్వ శాఖ నోటిఫై చేసింది. కేరళతో సహా అయిదు రాష్ట్రాలు ఈ పౌరసత్వ చట్ట సవరణను వ్యతిరేకించాయి. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లోకి రావడానికి ముందే కేంద్రం సవరించిన సిఎఎ నిబంధనలను నోటిఫై చేయడంలో ఆంతర్యం తెలియనిదేమీ కాదు. ఫాసిస్టు హిందూత్వను రెచ్చగొట్టి ప్రజల మధ్య విభజన తీసుకొచ్చి రానున్న ఎన్నికల్లో లబ్ధి పొందాలన్న దుర్బుద్ధితోనే అది ఈ పని చేసింది. ముస్లింల పట్ల వివక్ష చూపే ఈ పౌరసత్వ సవరణ చట్టాన్ని 2019 డిసెంబరు 11న పార్లమెంటులో ప్రతిపక్షాల బహిష్కరణ మధ్య అత్యంత అప్రజా స్వామికమైన రీతిలో ఆమోదింపజేసుకుంది. ఈ చట్టం ప్రకారం 2014 డిసెంబరు 31 లేదా అంతకు ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్తాన్ల నుండి భారత దేశానికి వలసవచ్చిన హిందువులు, సిక్కులు, జైనులు, బౌద్ధులు, పార్శీలు, క్రైస్తవులకు పౌరసత్వాన్ని మంజూరు చేస్తుంది. ముస్లింలను మాత్రం పరిగణన లోకి తీసుకోరు. దీనిపై పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సిఎఎపై సర్వత్రా వ్యతిరేకత వ్యక్తం అవుతోంది.

పొత్తుపై ఆందోళన...

తాజాగా టిడిపి, జనసేన కూటమి బిజెపితో పొత్తు ఖరారు చేసు కోవడంతో టిడిపి, జనసేన నేతల్లో ఆందోళన మొదలైంది. మైనార్టీలు, దళితుల ఓట్లు దూరమయ్యే అవకాశం ఉందని చర్చ సాగుతోంది. ఉమ్మడి కర్నూలు జిల్లాలో నంద్యాల, కర్నూలు, ఆత్మకూరు నియోజకవర్గాల్లో ముస్లిం మైనార్టీల ఓట్లు అధికంగా ఉన్నాయి. నందికొ ట్కూరు నియోజకవర్గంలో దళితులు, క్రైస్తవుల ఓట్లు, కోడుమూరు నియోజకవర్గంలో దళితుల ఓట్లు అధికంగా ఉన్నాయి. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాకా బిజెపి అధి కారంలో ఉన్న రాష్ట్రాల్లో ముస్లింలపై, క్రిస్టియన్లపై, దళితులపై దాడులు జరిగాయి. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విభజన హామీలను అమలు చేయకపోవడంతో పాటు వెనకబడిన జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వలేదు. వ్యవసాయ పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించలేదు. నిత్యావసరాలు, గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను విపరీతంగా పెంచేసింది. దీంతో కొన్ని వర్గాల ప్రజల్లో బిజెపి పట్ల వ్యతిరేకత వ్యక్తం అవుతోంది. బిజెపితో టిడిపి, జనసేన పొత్తు వల్ల ఆ వ్యతిరేకత కూటమిపై పడే అవకాశం ఉందని, ఆయా వర్గాల ఓటర్లు దూరమయ్యే పరిస్థితి ఉందని చర్చ మొదలైంది.

రెండో జాబితాలో ముగ్గురు

టిడిపి తాజాగా రెండో జాబితాను విడుదల చేసింది. ఆ జాబితాలో ఉమ్మడి కర్నూలు జిల్లా నుండి ముగ్గురు అభ్యర్థులను ఖరారు చేసారు. ఎమ్మిగనూరు, మంత్రాలయం, నందికొట్కూరు అభ్యర్థులను ప్రకటించారు. ఎమ్మిగనూరు టిడిపి అభ్యర్థిగా బివి.జయనాగేశ్వర రెడ్డి, మంత్రాలయం టిడిపి అభ్యర్థిగా నల్లగౌని రాఘవేంద్ర రెడ్డి, నందికొట్కూరు టిడిపి అభ్యర్థిగా గిత్తా జయసూర్య పేర్లను ప్రకటించారు.

ఉమ్మడి జిల్లాలో సిఎం పర్యటన

ఉమ్మడి కర్నూలు జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పర్యటించారు. తొలుత కర్నూలు శివార్లలోని జగన్నాథగట్టు వద్ద జాతీయ న్యాయ విశ్వవిద్యాలయానికి శంకుస్థాపన చేసి పైలాన్‌ను ఆవిష్కరించారు. అనంతరం బనగాన పల్లె ఉన్నత పాఠశాల మైదానంలో ఏర్పాటు చేసిన ఈబిసి నేస్తం మూడో విడత పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్నారు. బటన్ నొక్కి ఈబిసి నేస్తం నిధులను విడుదల చేశారు. అంతకు ముందు బనగానపల్లెలో నూతనంగా నిర్మించిన వంద పడకల ప్రాంతీయ వైద్యశాల ప్రారంభం సంద ర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.

ప్రజల భద్రతకు భరోసాకే పోలీసుల కవాతు

ప్రజాశక్తి-కర్నూలు క్రైమ్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యంగా కేంద్ర సాయుధ బలగాలతో కలిసి కర్నూలు జిల్లాలోని పలు ప్రాంతాలలో పోలీసులు కవాతు నిర్వహించారని కర్నూలు జిల్లా ఎస్‌పి జి.కృష్ణ కాంత్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో కేంద్ర సాయుధ బలగాలతో కలిసి జిల్లా పోలీసులు ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, ఎటువంటి అల్లర్లు జరగకుండా, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగే విధంగా, శాంతిభద్రతలను కాపాడడానికి కవాతు నిర్వహించారన్నారు. ఎస్‌పి ఆదేశాల మేరకు జిల్లాలోని కర్నూలు, ఆదోని, ఎమ్మిగనూరు సబ్ డివిజన్ లలోని పలు ప్రాంతాలలో కేంద్ర సాయిధ బలగాలైన 'సశస్త్ర సీమా బల్' సిబ్బందితో కలిసి పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు సర్కిల్ , గూడూరు పిఎస్ పరిధిలోని చనుగొండ్ల, గూడూరు, గుడిపాడు గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. కోడుమూరు సిఐ మన్సురుద్దీన్, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఆలూరు సర్కిల్, ఆలూరు పిఎస్ పరిధిలోని మొలగవల్లి, హత్తిబెలగల్, అగ్రహారం, అరికెర ,ఆలూరు, పెద్ద హోతూరు గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఆలూరు రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు. ఎమ్మిగనూరు రూరల్ పిఎస్ పరిధిలోని కందనాథి, కడివెళ్ళ గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎమ్మిగనూరు రూరల్ సిఐ మోహన్ రెడ్డి , ఎస్ఐలు, పోలీసులు పాల్గొన్నారు.

హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ వార్షికోత్సవం

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ వార్షికోత్సవాన్ని నేడు టిజివి కళాక్షేత్రంలో వైభవంగా శనివారం నిర్వహించారు. హారిజోన్స్ ఇంటర్నేషనల్ ప్లే స్కూల్ సిఇఒ ప్రదీప్ కుమార్ అధ్యక్షతన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథులుగా రవీంద్ర విద్యా సంస్థల వ్యవస్థాపకులు జి.పుల్లయ్య, కేంద్రీయ విద్యాలయ ప్రిన్సిపల్ ప్రియదర్శిని, విశ్వభారతి చిన్న పిల్లల వైద్య నిపుణులు శ్రావ్యా రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎక్కువగా చదువు అనే అంశంపైనే మక్కువ చూపిస్తున్నారు. పిల్లల్లో సృజనాత్మకత శక్తి, విచక్షణా జ్ఞానం కొంత తరిగిపోతున్నాయని గుర్తు చేశారు. ఏ విద్యార్థి అయితే క్రమశిక్షణగా చదువుకుంటారో వారు ఉన్నతంగా ఎదగడానికి అవకాశం ఉందన్నారు. తరిగిపోతున్న మానవతా విలువలను కాపాడాల్సిన బాధ్యత విద్యార్థుల తల్లిదండ్రులపై ఆధారపడి ఉందన్నారు. నేడు విద్య ఎంతో ఖరీదైనదిగా మారిపోయిందని తెలుపుతూ ఎక్కువ భారం లేకుండా స్థానికంగానే ఈ హారిజన్స్ స్కూల్ యాజమాన్యం నూతన ప్లేవే మెథడ్ లో విద్యార్థుల్లోని మేధాశక్తిని వెలికితీస్తూ, తల్లిదండ్రుల జిజ్ఞాసకు అనుగుణంగా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నారన్నారు. పిల్లలకు చదువుతోపాటు చక్కని ఆరోగ్యం కావాలన్నారు. అనంతరం పాఠశాల ఫౌండర్ పిబివి. సుబ్బయ్య మాట్లాడుతూ విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు మా ఉపాధ్యాయులకు తర్ఫీదు ఇచ్చి బోధనలో మెలకువలను నేర్పుతూ కార్యోన్ముఖులను చేస్తున్నామన్నారు. టిజివి కళాక్షేత్రం అధ్యక్షులు పత్తి ఓబులయ్య, పాఠశాల అకాడమిక్ డైరెక్టర్ పావని పాల్గొన్నారు. చిన్నారుల సాంస్కృతికి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

కర్నూలులో పైలెట్ శిక్షణకు సన్నాహాలు

ప్రజాశక్తి-కర్నూలు కలెక్టరేట్

కర్నూలులో పైలెట్ శిక్షణ ప్రారంభించేందుకు ఓరియంట్ ఫ్లైట్స్‌కు గుర్తింపు లభించినట్లు ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ చైర్మన్ ఆనంద్ జాకబ్ వర్గీస్ ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రత్యేక స్కాలర్‌షిప్‌తో శిక్షణ అందించేందుకు అకాడమీ ఆలోచిస్తోందని ఆయన తెలిపారు. యువత ఈ రంగంలోకి ప్రవేశించేలా ప్రోత్సహించడంతోపాటు, దేశంలో వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన రంగం ప్రయోజనాలను ఎక్కువ మంది యువత పొందేలా లక్ష్యంగా పెట్టుకున్నామని ఆయన వివరించారు.

ఉద్యోగాలు దక్కించుకున్న మోడల్ స్కూల్ విద్యార్థులు

ప్రజాశక్తి- సి బెళగల్ : మొండాలేజ్ చాకోలెట్ ఇండియా ఫుడ్స్ కార్బరి కంపెనీ వారు ప్రిన్సిపల్ వంశీమోహన్ సమక్షంలో శనివారం ఉద్యోగ మేళా నిర్వహించారు. ఇందులో సుమారు 10 మంది ఇంటర్ విద్యార్థులు ఉద్యోగ అవకాశాలను దక్కించుకున్నారు. ఈ కంపెనీలో 17 ఏళ్లకే అవకాశం కల్పించడం తిరుపతి శ్రీ సిటీలోనే ఈ కంపెనీ ఉండటం గర్వకారణమని పలువురు మీడియాలో పేర్కొన్నారు.

సూచనలు చేస్తున్న సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

- సబ్ కలెక్టర్ శివ నారాయణ శర్మ

ప్రజాశక్తి - ఆదోని

ఎన్నికల విధి నిర్వహణలో ప్రతి అధికారి అప్రమత్తంగా ఉండాలని ఆదోని ఎన్నికల అధికారి, సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ సూచించారు. శనివారం ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఎంసిసి, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి టీంలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సబ్ కలెక్టర్ మాట్లాడుతూ ఆదోని నియోజకవర్గంలో 256 పోలింగ్ కేంద్రాలలో 26 సెక్టారల్, రూట్ ఆఫీసర్లు ఎన్నికల కమిషన్ సూచించిన విధులు, బాధ్యతలు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జిపిఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామన్నారు. న్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలన్నారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు తదితర సామాగ్రిపై వీడియో సర్వేలెన్స్ టీమ్‌లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీంలు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలన్నారు. ఎఫ్ఐఆర్ నమోదు నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమర్పించాలన్నారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదును సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. ఎన్నికల నియమావళి ప్రకారం ప్రజలు రూ.50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, పైబడి ఉన్న నగదుకు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉందన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రజలతో మర్యాదపూర్వకంగా ఉండాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. ఎన్నికల విధులు నాణ్యతతో నిర్వహించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఎలక్షన్ విధులలో నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ హసీనా సుల్తానా, మునిసిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ రామేశ్వర్ రెడ్డి, డిఎల్పిఓ కార్యాలయపు పరిపాలన అధికారి వీరభద్రప్ప అధికారులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

ప్రజా సంక్షేమమే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మిగనూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని మునిసిపల్ వైస్ చైర్మన్, 11 వార్డు కౌన్సిలర్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో వైసిపి గడప గడప కార్యక్రమంలో పాల్గొన్న బుట్టారేణుకను వార్డు ప్రజలు పూలమాలలతో ఘనంగా ఆహ్వానించారు. ప్రజలు వాడవాడనా స్వాగతం పలికారు. బుట్టారేణుక ఇంటింటికి తిరుగుతూ జగనన్న పాలన గూర్చి వివరించారు. గడప వద్దకే ప్రజలకు సంక్షేమ పథకాలు అందించిన ఘనత వైకాపా ప్రభుత్వానికే దక్కుతుందని, దీంతో ప్రజలంతా సంతోషంగా ఉన్నారని లబ్దిదారులు పేర్కొన్నారు. అనంతరం బుట్టారేణుక మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. ఎటువంటి అవినీతికి తావు లేకుండా తమకు సంక్షేమ ఫలాలు అందుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డికి మీరంతా బాసటగా నిలవాలని, మళ్ళీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. కార్యక్రమంలో బుట్టా నీలకంఠ, మునిసిపల్ వైస్ చైర్మన్ నజీర్ అహ్మద్, నాయకులు బుట్టారంగయ్య, రియాజ్ అహమ్మద్, రాజారత్నం, సుధాకర్, గురవయ్య, రసూల్, మబ్బాష, వినయ్, సూరి, అబ్రర్, సోమేష్, బజారి, ప్రతాప్ రెడ్డి, హయాత్ అలి, గట్టు ఖాజా, చాంద్, రఫిక్, ఫరూక్, రహంతుల్లా బాషా, వలి, మహబూబ్, ఆసిఫ్, తదితరులు పాల్గొన్నారు.

వైస్ చైర్మన్ నజీర్ అహమ్మద్ ఆధ్వర్యంలో గడప గడప కార్యక్రమంలో బుట్టా రేణుక

బుల్లెట్ గాయం కంటే

టికెట్ కేటాయింపే పెద్ద బాధ

- రాఘవేంద్ర రెడ్డికి టికెట్ వస్తుందని 2 నెలల ముందే బాలనాగిరెడ్డి చెప్పారు
- టికెట్ కేటాయింపులో అధిష్టానం పునరాలోచించాలి
- నియోజక వర్గ ప్రజల ఆశీస్సులతో పోటీలో ఉంటాను
- కోసిగి టిడిపి శ్రేణుల నిరసనలో నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి
- తిక్కారెడ్డిని ఖచ్చితంగా గెలిపిస్తాం : టిడిపి సీనియర్లు

ప్రజాశక్తి - మంత్రాలయం

గత ఎన్నికల ప్రచారంలో సరిగ్గా ఇదేరోజే మార్చి 16వ తేదీన తనకు బుల్లెట్ గాయమైందని అయినా నేను భయపడలేదని, టిడిపి టికెట్ కేటాయింపులో నేడు పార్టీ అధిష్టానం తీసుకున్న నిర్ణయం పెద్దబాధ అనిపించిందని టిడిపి నియోజకవర్గ ఇంచార్జీ పాలకుర్తి తిక్కారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. శనివారం కోసిగి మండల కేంద్రంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు చేపట్టిన నిరసన ర్యాలీలో ఆయన మాట్లాడారు. చంద్రబాబు చుట్టూ ఉన్న జగన్ కోవర్టుల వల్లే నాకు అన్యాయం జరిగిందని తెలిపారు. మంత్రాలయంలో నిర్మాణంలో ఉన్న టిడిపి ఆఫీసు చూసి ఈ తిక్కారెడ్డికి తిక్క పట్టిందా ఏమి రాఘవేంద్ర రెడ్డికి టిడిపి టికెట్ ఖరారు అయిందని రెండు నెలల ముందే ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి అన్నారని అందుకు రుజువులు కూడా ఉన్నాయన్నారు. చంద్రబాబు నాయుడు విజన్ ఉన్న నేత అని తప్పుడు సర్వే రిపోర్టులను నమ్మ వద్దని సూచించారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంత వరకు నేను భయపడే ప్రసక్తే లేదని ఖచ్చితంగా అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తానని చెప్పారు. టిడిపి టికెట్‌ను వైసిపి కోవర్ట్ అయిన మాధవరం రాఘవేంద్ర రెడ్డికి ఇస్తే మేము పని చేయమని పలువురు సీనియర్ నాయకులు పేర్కొన్నారు. ఇన్ని రోజులు మాకు అండగా ఉన్న పాలకుర్తి తిక్కారెడ్డికే తెలుగుదేశం పార్టీ టికెట్ ఇవ్వాలని లేని పక్షంలో మొత్తం రాజీనామా చేస్తామని అన్నారు. మంత్రాలయం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ టికెట్‌పై పునరాలోచన చేసి పాలకుర్తి తిక్కారెడ్డికి టిడిపి ఇస్తే మేము ఖచ్చితంగా గెలిపిస్తామని ఖరాఖండిగా చెప్పారు. ఈ సందర్భంగా గాంధీ నగర్ నుండి శ్రీ యల్లమ్మ అవ్వ దేవాలయం వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తిక్కారెడ్డికి టిక్కెట్ ఇచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మనసు మార్చండి అని శ్రీ యల్లమ్మ అవ్వను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి పాలకుర్తి శ్రీనివాసుల రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడు, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చేన్నబసప్ప ధని, తెలుగు రైతు జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకట పతి రాజు, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి కోట్రేష్ గౌడ్,మంత్రాలయం మండలం కన్వీనర్ పన్నాగా వెంకటేశప్ప స్వామి,పెద్దకడబూరు మండలం కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, తెలుగు వాణిజ్య విభాగం జిల్లా ఉపాధ్యక్షులు భరత్వాజ్ శెట్టి,సీనియర్ నాయకులు బాపురం శివమోహను రెడ్డి, యల్లారెడ్డి, బిసి సీనియర్ నాయకులు వక్రాని వెంకటేశ్వర్లు, నాడిగేని అయ్యన్న, పంపాపతి, కోండగేని వీరారెడ్డి, చావిడి వెంకటేష్, మాధవరం అమర్నాథ్ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ప్రధాన కార్యదర్శి పాలకుర్తి దివాకర్ రెడ్డి, తెలుగు యువత నియోజకవర్గం అధ్యక్షులు సుధీర్ రెడ్డి, మండల అధ్యక్షులు నాడిగేని మహాదేవ, మీడియా కోఆర్డినేటర్ విజయ రామిరెడ్డి, పవన్ కుమార్, కురుగోడు, చిన్న బొంపల్లి మాజీ సర్పంచ్ నరసింహులు, జంపాపురం మాజీ సర్పంచ్ క్రిష్ణా రెడ్డి, పల్లెపాడు మాజీ సర్పంచ్ చంద్ర, వందగల్ మాజీ సర్పంచ్ నరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

అనుచరులతో ర్యాలీగా వెళ్తున్న తిక్కారెడ్డి

అనుచరులతో మాట్లాడుతున్న తిక్కారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న వై ప్రదీప్ రెడ్డి

వైసిపితోనే మహిళల ఆర్థికాభివృద్ధి

- వై ప్రదీప్ రెడ్డి

ప్రజాశక్తి - కౌతాళం

ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందారని వైసిపి రాష్ట్ర యువ నాయకులు వై ప్రదీప్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం వైయస్సార్ ఆసరా, వైయస్సార్ చేయూత పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిందన్నారు. వైద్య విద్య రంగంలో ప్రజలకు ఎన్నో సేవలు అందించమన్నారు. మహి ళలు అన్ని రంగాలలో రాణించడానికి వైయస్సార్ ఆసరా పథకం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. పొదుపు సంఘాలు బలోపేతం కోసం ప్రభుత్వం కృషి చేయడం జరిగిందన్నారు. అనంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి మహిళలు పాలపించడం చేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ దేశాయ్ ప్రహ్లాద చారి, సహకార సంఘం అధ్యక్షులు దాట్ల కృష్ణంరాజు, ఎంపీపీ అమ్రేష్ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి, కో ఆప్షన్ నెంబర్ మాబు సబ్,, సర్పంచ్ పాల్ దినకరన్, మాజీ సర్పంచ్ అవతారం, మండల నాయకులు ఏకం రెడ్డి, బసవ ప్రభు, చౌదరి బసవరాజు ఏపిఎం రాజశేఖర్ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలే గెలుపునకు నాంది

వైసీపీ ఇన్చార్జి విరుపాక్షి

మాట్లాడుతున్న వైసీపీ ఇన్చార్జి విరుపాక్షి

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే వైసీపీ ప్రభుత్వం గెలుపుకు నాంది పలుకుతుందని ఆలూరు వైసిపి ఇన్చార్జి విరుపాక్షి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్న హొతూరు గ్రామంలో వైసీపీ ఇన్చార్జ్ విరుపాక్షి గడప గడపకు వెళ్లి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రజలకు ఎలాంటి సంక్షేమ పథకాలు పెట్టిన దాఖలు లేవన్నారు. వృద్ధులు, వికలాంగులు పింఛను కోసం పంచాయతీ కార్యాల యం దగ్గర గంటల తరబడి నిలుచున్న పరిస్థితి ఉండేదన్నారు. జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత ఈనెల 1వ తేదీ ఉదయానే నేరుగా వృద్ధులు, వికలాంగుల ఇంటి దగ్గరికే వాలంట్రీలు వెళ్లి పెన్షన్ అందించిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కిందన్నారు. సంక్షేమ పథకాలు ఇలాగే కొనసాగాలన్న, రాష్ట్రం మరింత అభివృద్ధి చెందాలన్న రాబోయే ఎన్నికలలో జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకోవాలని ప్రజలకు తెలియజేశారు. ఆలూరులో మరోసారి వైసిపి జెండా ఎగురవేసి నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తాన్నారు. గ్రామంలో తాగునీరు, సీసీ రోడ్లు, డ్రైనేజీ కాలువలు లేక ఇబ్బంది పడుతున్నామని గ్రామస్తులు విరుపాక్షి దృష్టికి తీసుకువచ్చారు. విరుపాక్షి మాట్లాడుతూ అధికారంలోకి రాగానే గ్రామంలో నెలకొన్న త్రాగు,సిసి రోడ్లు,డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.ముందుగా వైసిపి నాయకులు ఆయనకు శాలువా కప్పి,పూల మాలతో ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా జే సి ఎస్ కన్వీనర్ సురేందర్ రెడ్డి, జడ్పిటిసి దొరబాబు,జిల్లా కేడీసీసీ డైరెక్టర్ రాఘవేంద్ర, సొసైటీ చైర్మన్ గోవర్ధన్, మండల కన్వీనర్ పెద్దయ్య, సర్పంచ్ హరికృష్ణ, ఎంపిటిసి మౌనిక,జె సి ఎస్ మండల కన్వీనర్ బసవరాజు, నాయకులు మారయ్య,దత్త రెడ్డి,కేశవ రెడ్డి,వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.

విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న బుట్టా రేణుక, ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి

మదర్ థెరిస్సా యువతకు ఆదర్శం

- విగ్రహం ఆవిష్కరణలో బుట్టా రేణుక

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

మదర్ థెరిస్సా జీవితం నేటి యువతీ యువకులకు ఆదర్శవంతమని నియోజ కవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బుట్టా రేణుక, సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మో హన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని 8వ వార్డు ఎంబీ చర్చ ముందు వేదాస్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు, వైసిపి పట్టణ అధికార ప్రతినిధి కె. సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి విశ్వమాత మదర్ థెరిస్సా విగ్రహ ఆవిష్కరన ఎమ్మిగనూరు వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీమతి బుట్టా రేణుక, నియోజకవర్గ సీనియర్ నాయకులు ఎర్రకోట జగన్మోహన్ రెడ్డి, నాయకులు బుట్టా శివ నీలకంఠ, మల్లెల ఆల్ఫ్రెడ్ రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మతాలు కులాలకు ఆదర్శవంతమైన వ్యక్తి మదర్ థెరిస్సా అని, విశ్వమాతగా అభివర్ణి ంచారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ కే దివ్య, కళ, సీనియర్ నాయకులు దేవరాజ్ ఇన్‌చార్జ్‌లు, వార్డు కన్వీనర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించండి

టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి

ప్రజాశక్తి - మంత్రాలయం

నియోజకవర్గ ప్రజలు తమ కుటుంబంలో ఒకడిగా తనను ఆశీర్వదించి అసెంబ్లీకి పంపించాలని టిడిపి నియోజకవర్గ అభ్యర్థి ఎన్ రాఘవేంద్ర రెడ్డి కోరారు. శనివారం మండల పరిధిలోని మాధవరం గ్రామంలోని ఆయన స్వగృహంలో జనసేన, బిజెపి పార్టీ నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మా తండ్రి మాజీ ఎంపిపి కెడిసిసి మాజీ చైర్మన్ మాధవరం రామిరెడ్డి తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుండి పార్టీలో ఉంటూ సేవలు అందించా రని తెలిపారు. 2014 లో టిడిపి టికెట్ రాకపోవడంతో ప్రజా రాజ్యం పార్టీ నుంచి పోటీ చేయాల్సి వచ్చిందని ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి కోవర్టు అయితే పోటీ ఎందుకు చేస్తారని ప్రశ్నించారు. కౌతాళం, కోసిగి మండలాల్లో రోడ్ల దుస్థితి అధ్వానంగా ఉందని మూడు సార్లు గెలిచిన ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి ఆ రోడ్లపై తిరుగుతున్నారా లేదో తెలియడం లేదని పేర్కొన్నారు. జనసేన, బిజెపిల మద్దతుతో ఖచ్చితంగా విజయం సాధించి చంద్రబాబుకు మంత్రాలయాన్ని కానుకగా ఇస్తామని ధీమా వ్యక్తం చేశారు. రాబోయే ఎన్నికల్లో మంత్రాలయంలో ఉమ్మడి టీడీపీ జెండా ఎగరవేసి చరిత్ర తిరగరాస్తామని పేర్కొన్నారు. అంతకు ముందు ఎమ్మెల్యే అభ్యర్థి రాఘవేంద్ర రెడ్డి కి పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. అనంతరం కేకు కట్ చేసి ఒకరికొకరు తినిపించుకొంటూ సంభరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఎన్టీఆర్ చంద్రబాబు నాయుడు చిత్ర పటాలకు పాలతో అభిషేకం చేశారు. ఈ సమావేశంలో టిడిపి సీనియర్ నాయకులు చూడి ఉలిగయ్య ముత్తురెడ్డి, పల్లెపాడు రామిరెడ్డి, బీజేపీ ఇంచార్జి విష్ణువర్ధన్ జనసేన ఇంచార్జి లక్ష్మన్న, సురేష్ నాయుడు, సతీష్ నాయుడు, పెద్దకడబూరు టీడీపీ నాయకులు హనుమంతరెడ్డి, విజయ్, కోసిగి నర్సిరెడ్డి, ఎరిగేరి రామలింగ, మాలపల్లి, లక్ష్మన్న, ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫ్లెక్సీల తొలగింపు

ఫెక్సీలను తొలగిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - ఆస్పరి

సార్వత్రిక ఎన్నికలకు ఎలక్షన్ కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయడంతో కోడ్ అమలులోకి వచ్చినందున తహశీల్దార్ ఈరమ్మ,ఎంపీడీవో లక్ష్మీ నారాయణలు రాజకీయ పార్టీలకు సంబంధించిన ఫెక్సీలను మండల కేంద్రమైన ఆస్పరిలో శనివారం తొలగించారు. తాహాసిల్దార్ ఈరమ్మ మాట్లాడుతూ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున రాజకీయ పార్టీల నాయకులకు సంబంధించిన ఫేక్సీలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. సీఐ హనుమంతప్ప, రీ సర్వే డిప్యూటీ తాహాసిల్దార్ భీమేష్,వీఆర్వో హరి కృష్ణ నాయక్,ఇన్చార్జి పంచాయతీ సెక్రటరీ కృష్ణ పాల్గొన్నారు.

'మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలి'

ప్రజాశక్తి - ఆస్పరి

రాష్ట్రంలో ఉన్న మాలలకు వివిధ రాజకీయ పార్టీలు జరగబోయే సార్వత్రిక ఎన్నికలలో మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించాలని మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి పుష్పాంజలి, జిల్లా అధ్యక్షులు మహానంది డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక ఎస్సీ హాస్టల్ ఆవరణలో ఆలూరు ఎంపీపీ తనయుడు వీరేష్ అధ్యక్షతన మాలల మహా గర్జన కార్యక్రమాని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు రాజకీయ ప్రాధాన్యత కల్పించి మాలలు రాజ్యాధికారం కోసం ప్రతి ఒక్కరూ పనిచేయాలన్నారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలలో మాలల అంతా ఏకతాటిపైకి వచ్చి తమ సత్తా ఏమిటో నిరూపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు మండల కన్వీనర్ భరత్,నాయకులు మానయ్య, వీరభద్ర, నాగరాజు, లక్ష్మీనారాయణ, వెంకట్ రాముడు,వీరేష్, ప్రతాప్,సంజీవ్, నాగుర్ పాల్గొన్నారు.

రమణీయం

రాఘవేంద్రస్వామి జన్మదినం

ప్రజాశక్తి - మంత్రాలయం

ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలో కొలువైన శ్రీ రాఘవేంద్రస్వామి జన్మదిన ఉత్సవాలు పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థుల ఆధ్వర్యంలో వైభవంగా జరిగింది. భక్త జన సందోహం మధ్య జరిగిన ఈ వేడుక భక్తులకు నయనానందకరం అని చెప్పవచ్చు. శ్రీ గురు వైభవోత్సవాల నిర్వహణలో భాగంగా శనివారం రాఘవేంద్రస్వామి మూల బృందావనాన్ని నిర్మాల్యం చేసి పీఠాధిపతులు మహా పంచామృతాభిషేకం నిర్వహించారు. అనంతరం బృందావనాన్ని నవరత్న స్వర్ణకవచాలతో పట్టు వస్త్రాలతో వివిధ పుష్ప హారాలతో అందంగా అలంకరిచారు. పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్రుని ఆరాధ్య దైవమైన మూల రాములకు విశిష్ట పూజలు నిర్వహించిన అనంతరం రాఘవేంద్రుని బృందావనాన్ని దర్శించుకుని నైవేద్య సమర్పణతో మంగళ హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక సేవలు చేయించిన భక్తుల సమక్షంలో రాఘవేంద్రుని బృందావన ప్రతిమకు శ్రీ మఠం దివాన్ విశేష పూజలు నిర్వహించిన అనంతరం బృందావన ప్రతిమను స్వర్ణ పల్లకీలో ఉంచి పండితుల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలు నడుమ శ్రీ మఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు. ఈ నేపథ్యంలో పీఠాధిపతులు భక్తులకు ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు.

టిటిడి పట్టు వస్త్రాల ఊరేగింపు : శ్రీ గురు వైభవోత్సవాలను పురస్కరించుకుని సాంప్రదాయ తీరులో భాగంగా టిటిడి జెఇఒ వీరబ్రహ్మం టిటిడి పట్టు వస్త్రాలను తల మీద పెట్టుకొని శ్రీ మఠం ప్రధాన ఆర్చి వద్దకు రాగానే శ్రీ మఠం ఎఎఒ మాధవశెట్టి మేనేజర్లు యస్కే శ్రీనివాసరావు వెంకటేష జ్యోషి ఆధ్యాత్మిక అభివృద్ధి అధికారి శ్రీపతిఆచార్ అసిస్టెంట్ మేనేజర్ ఐపి నరసింహమూర్తి పండితుల వేద మంత్రాలతో మంగళ వాయిద్యాలతో స్వాగతం పలికారు. పట్టువస్త్రాలను జెఇఒ పీఠాధిపతులకు అందజేయగా ఆయన కూడా తల మీద పెట్టుకుని బృందావనం వద్ద నుంచి విశేష పూజలు నిర్వహించి అనంతరం పీఠాధిపతులకు అలంకరించి శ్రీ వారి ప్రసాదం అందజేశారు. పీఠాధిపతులు జెఇఒకు శేషవస్త్రంతో ఫల మంత్రాక్షతలు అందజేసి ఆశీర్వదించారు. **వీనులవిందుగా సంగీత నాదాహార :** నాదాహార బృందం నిర్వహించిన సంగీత కార్యక్రమం భక్తులకు వీనులవిందు కలిగిం చాయి. శ్రీ గురు వైభవోత్సవాల నిర్వహణలో భాగంగా తమిళనాడు రాష్ట్రంలోని కోయంబత్తూర్‌కు చెందిన నాదాహార ట్రస్టు సభ్యులు శ్రీ మఠం ప్రాకారంలోని ఊయల మండపం వద్ద సుమారు 350 మంది ఏకధాటిగా నిర్వహించిన సంగీతం అలరించాయి.

వైభవంగా స్వర్ణ రథోత్సవం : ప్రముఖ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రమైన శ్రీ రాఘవేంద్రస్వామి మఠంలో రాఘవేంద్ర స్వామి స్వర్ణ రథోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించారు. రాఘవేంద్రుని పాదుకలను స్వర్ణ రథోత్సవంపై ఉంచి పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు పుష్పాభిషేకంతో మంగళ హారతులు ఇచ్చారు. అనంతరం మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ శ్రీ మఠం ప్రాకారంలో వైభవంగా ఊరేగించారు.

ప్రముఖులకు అవార్డుల ప్రదానం : వివిధ రంగాల్లో సేవలు అందించిన ప్రముఖలకు శ్రీ మఠం పీఠాధిపతులు శ్రీ సుభుదేంద్రతీర్థులు అవార్డులను ప్రదానం చేశారు. శనివారం శ్రీ గురు వైభవో త్సవాల్లో భాగంగా శ్రీ మఠం ప్రాంగణంలో ఉన్న శ్రీ యోగీంద్ర సభామండపంలో రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ హరినాథ్ నూనెపల్లి, కర్నాటక రాష్ట్ర హైకోర్టు అదనపు సొలిసిటర్ జనరల్ శ్రీ శాంతి భూషణ్, రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ సెక్రటరీ, ప్రద్యుమ్నరావు ఐఎఎస్, కర్నాటక రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాదులు శ్రీ ఎస్పి శంకర్, కర్నాటక రాష్ట్రంలోని రాయచూర్‌కు చెందిన న్యాయవాది శ్రీ ఎస్కే. పురో హిత్, చెన్నై పారిశ్రామికవేత్త ఎన్ ప్రమోద్‌లకు పీఠాధిపతులు సుభుదేంద్రతీర్థులు రాఘవేంద్ర అనుగ్రహ అవార్డులను ప్రదానం చేశారు.

రథోత్సవం నిర్వహిస్తున్న దృశ్యం

టిటిడి వస్త్రాలను తెస్తున్న దృశ్యం

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్

ఎలక్షన్ కమిషన్ ప్రకారం విధులు నిర్వహించాలి

ప్రజాశక్తి - ఆదోని : లోక్ సభ, శాసనసభ సాధారణ ఎన్నికలు పురస్కరించుకొని ఎలక్షన్ కమిషన్ వారి ఆదేశాల మేరకు విధులు నిర్వహించాలని మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి తెలిపారు. శనివారం మున్సిపల్ ఆఫీస్ నందు మున్సిపల్ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం నందు కమిషనర్ మాట్లాడుతూ ఎలక్షన్ కమిషన్ షెడ్యూల్ ప్రకారము విధివిధానాలను మున్సిపల్ సిబ్బందికి తెలియజేశారు. ఎన్నికల కోడ్‌ను సక్రమంగా అమలు చేయాలని ఎక్కడ కూడా జరగకుండా చూడాలని సిబ్బం దిని సూచించారు. అధికారులు అందరూ అప్రమత్తంగా ఉండాలని విధులు సక్రమం గా నిర్వహించలన్నారు. అసిస్టెంట్ కమిషనర్ అనుపమ మున్సిపల్ ఇంజనీరు వెంకట చలపతి రెడ్డి, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీనివాసులు ఉన్నారు.

కమనీయం.. శ్రీరామదేవర రథోత్సవం

ప్రజాశక్తి-ఆదోనిరూరల్

మండలం పరిధిలో పెద్దహరివాణం గ్రామంలో వెలిసిన శ్రీరామదేవర, శ్రీ కాశి విశ్వనాథ, శ్రీఆంజనేయ స్వామి దేవస్థానం 17వ రథోత్సవం కమనీయంగా సాగింది. రథోత్సవం సందర్భంగా గ్రామంలో ఎద్దుల పోటీలు నిర్వహించారు. ఆలయము ముందు పాండు రంగ భజన చేశారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు రథాన్ని భక్తి శ్రద్ధలతో లాగి,మొక్కులు తీర్చుకున్నారు.రాత్రి ఏడు గంటలకు రెండు కన్నడ సామా జిక నాటక ప్రదర్శన నిర్వహించారు. నేడు బరువులెత్తే పోటీలు, లంక దహనం నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులు తెలిపారు. ఇస్వి ఎస్ఐ శ్రీనివాసులు, పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

రథోత్సవం లాగుతున్న గ్రామస్తులు

పొట్టి శ్రీరాములకు నివాళి

ప్రజాశక్తి-ఆదోనిరూరల్ : ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో సబ్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ అమరజీవి శ్రీ పొట్టి శ్రీరాములు జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. ఆయన సేవలు, త్యాగాలను స్మరించుకు న్నారు. కార్యక్రమంలో పరిపాలనా అధికారి సి.ఆర్ శేషయ్య, మున్సిపల్ కమిషనర్ రామచంద్ర రెడ్డి, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వాయర్ వేణు సూర్య, ఉప తహసీల్దార్లు కౌసర్ భాను, వినీత్, కార్యాలయపు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న సబ్ కలెక్టర్

త్యాగధనుడు అమరజీవి : ఆవోపా

ఆదోని : ఆంధ్రుల గౌరవం కాపాడుటకు నిరాహారదీక్షకు కూర్చొని తన ప్రాణాలర్పించిన త్యాగధనుడు అమరజీవి పొట్టి శ్రీరాములు అని అవోపా అధ్యక్ష , కార్యదర్శులు వంక దారి శ్రీనాథ్ గుప్తా, మిరియాల శ్రీధర్ కొనియాడారు. శనివారం జయంతి సందర్భ ంగా ఆదోని పట్టణంలోని ఆయన విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. 1230 మందికి చల్లని ఉచిత మజ్జిగ అందజేశారు. ఈ కార్యక్రమానికి ఆవోపా నాయకులు డైమండ్ రఘు, రాజేష్, కిరణ్, మహిళా విభాగం అధ్యక్ష, కార్యదర్శులు వంకదారి మమతాశ్రీ, సంగీత, సభ్యులు గీత, బిందు పాల్గొన్నారు.

న్యాయం జరిగేవరకు పోరాటం

- సమతా సైనిక్ దళ్

ప్రజాశక్తి - ఎమ్మిగనూరు

దళితుని కుటుంబాలకు న్యాయం జరిగేవరకు పోరాటం చేస్తామని సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు రంగయ్య అన్నారు. శనివారం నాడు వ్యక్తిగత పనులకు వెళ్తున్న సమతా సైనిక్ దళ్ రాయలసీమ అధ్యక్షులు రంగయ్యను పోలీసులు ఎమ్మిగనూరు టౌన్ పోలీస్ స్టేషన్‌కు పిలిపించి అడుగు అడుగునా అడ్డుకోవడం ఏమిటని జిల్లా అధ్యక్షులు మల్లేష్ నల్లన్నలు మండిపడ్డారు. రంగయ్య మాట్లాడుతూ దళిత బాధ్యుతులకు న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదన్నారు. రంగయ్యకి ఎలాంటి ఇబ్బందులు కలిగించిన రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలతో అట్టడుకుతుందని జిల్లా ప్రధాన కార్యదర్శిలు నరసప్ప తూకరం తరుణ్ రమేష్ మల్లి హెచ్చరించారు. కార్యక్రమంలో మల్లేష్, నల్లన్న, మహేష్, బలరాం తదితరులు పాల్గొన్నారు.

వైజయంతి వనమాల విరాళం

ప్రజాశక్తి - మంత్రాలయం : రాఘవేంద్రస్వామి ఆరాధ్య దైవమైన మూల రాములకు శ్రీనివాస మూర్తి అనే భక్తుడు వైజయంతి వనమాల ఆహారాన్ని విరాళంగా అందజేశారు. శనివారం శ్రీ గురు వైభవోత్సవాల నిర్వహణలో భాగంగా రాఘవేంద్రస్వామి దర్శనార్థమై మంత్రాలయం వచ్చిన ఆయన పీఠాధిపతులకు అందజేశారు. ఈ సందర్భంగా పీఠాధిపతులు ఆయనకు శేష వస్త్రం ఫల మంత్రాక్షతలు మెమొంటో అందజేసి ఆశీర్వదించారు.

జిల్లా వీర శైవ సాధికారక కమిటీ సభ్యులుగా కన్నె జగదీష్

ప్రజాశక్తి - ఆదోని :

తెలుగుదేశం పార్టీ వీరశైవ లింగాయత్ సాధికార సమితి అధక్షులు ఎస్ వి శివరాజు సూచనలతో కన్నె జగదీష్ ఆదోని, కర్నూలు జిల్లా వీరశైవ లింగాయత్ సాధికార సమితి సభ్యులుగా నియామకం అయిన్నట్లు కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ వీరశైవ లింగాయత్ సాధికార సమితి అధక్షులు ఎస్వి శివరాజు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. కన్నె జగదీష్ మాట్లాడు తూ తనను జిల్లా వీరశైవ లింగాయత్ సాధికార సమితి సభ్యులుగా ఎన్నుకోవడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. తనవంతు పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

ఎన్నికల కోడ్ అమలుకు రావడంతో సంబరాలు చేసుకుంటున్న టిడిపి కార్యకర్తలు

నేటితో రాక్షస పాలన అంతం : టిడిపి

ప్రజాశక్తి - ఆత్మకూర్ : రాష్ట్రంలో ఐదేళ్ల రాక్షస పాలన ఎన్నికల కోడ్‌తో అంతమయ్యిందని టిడిపి నాయకులు జెట్టి వేణుగోపాల్, అబ్దుల్లాపురం భాష, శివప్రసాద్ రెడ్డి, ఫక్రుద్దీన్, మల్లికార్జున రెడ్డిలు అన్నారు. కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయడంతో శనివారం సాయంత్రం స్థానిక టిడిపి కార్యాలయం వద్ద పార్టీ శ్రేణులు టపాసులు పేల్చి ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమరంలో టిడిపి కార్యకర్తలు నూతన ఉత్సాహంతో పని చేసి పార్టీని అధికారంలోకి తీసుకురావాలని, శ్రీశైల నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి బుడ్డా రాజశేఖర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు సంసిద్ధం అయ్యారన్నారు. కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

వైసిపి, టిడిపి మోడీకి సర్కార్‌కు గులాములే : ఎస్‌డిపిఐ

ప్రజాశక్తి - వెలుగోడు : రాష్ట్రంలోని వైసిపి, టిడిపిలు మోడీ సర్కారుకు గులాములేనని ఎస్‌డిపిఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మీర్జా అబ్దుల్లా బేగ్ పేర్కొన్నారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బిజెపితో జతకట్టిన చంద్రబాబు నాయుడు డబుల్ రోల్ మాటలు మాట్లాడడం తగదన్నారు. గతంలో ఎన్‌ఆర్‌సి, సిఎఎ ద్వారా మైనారిటీలు దేశవ్యాప్తంగా అభద్రతా భావానికి లోనవుతున్నా రని చెప్పిన మాటలు చంద్రబాబుకు జ్ఞాపకం లేవా అని ప్రశ్నించారు. వైసిపి ప్రభుత్వం ఎన్‌ఆర్‌సి, సిఎఎకు మద్దతు పలికి రాష్ట్రంలోని ముస్లిం మైనారిటీలకు మోసం చేస్తుందని చెప్పిన చంద్రబాబు నేడు బిజెపి అలయన్స్ తీసుకొని ఊసరవెల్లిలా రంగులు మార్చి సమర్ధించడం ఆయన ద్వంద వైఖరికి నిదర్శనమన్నారు. ఇక శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి గారు గతంలో ఆత్మకూరు పట్టణంలో సిఎఎ, ఎన్‌ఆర్‌సి కు వ్యతిరేకంగా జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన భారీ బహిరంగ సభలో రాష్ట్రంలో అమలయితే మొట్టమొదటిగా ఎమ్మెల్యే పదవికి పార్టీకి రాజీనామా చేస్తామని బహిరంగంగా ప్రకటన చేశారన్నారు. మరి నేడు దేశంలో, రాష్ట్రంలో సీఏఏ అమలయితే చేసిన సవాల్ స్వీకరించి వైసిపికి రాజీనామా చేయడానికి సిద్ధంగా ఉండాలని డిమాండ్ చేశారు.

ఎంఎ బేగ్

ప్యాపిలి ఎస్‌ఐగా జగదీశ్వర్ రెడ్డి

ప్రజాశక్తి -ప్యాపిలి

ప్యాపిలి ఎస్‌ఐగా జగదీశ్వర్ రెడ్డి శనివారం బాధ్యతలు చేపట్టారు. ఈయన నంద్యాల స్పెషల్ బ్రాంచ్ నుంచి ఎన్నికల బదిలీల్లో భాగంగా ప్యాపిలికి వచ్చారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న ఎస్ఐ రాజకుమార్ సిఐగా ప్రమోషన్‌పై అనంతపురం జిల్లా మడకశిరకు బదిలీపై వెళ్లారు.నూతన ఎస్ఐ మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణ తన ధ్యేయమన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా కఠిన చర్యలు తీసుకుంటానని హెచ్చరించారు.

శుభ్రత మరిచారు..

- మురుగు కాలువల్లో చెత్తాచెదారం - రోడ్లపై పారుతున్న మురుగు నీరు
- దోమలు, దుర్వాసనతో ఇబ్బందుల్లో పట్టణ ప్రజలు


మురికి కాలువల్లో పేరుకుపోయిన చెత్త

ప్రజాశక్తి - బనగానపల్లె

బనగానపల్లె పట్టణంలో నెలల తరబడి మురికి కాలువలను శుభ్రం చేయడం లేదు. దీంతో మురికి కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోతోంది. కాలువలోని మురుగు నీరంతా రోడ్లపైకి చేరి పారుతున్నాయి. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మురుగు కాలువల నిర్వహణ అధ్వానంగా మారింది. సకాలంలో మురికి కాలువలను శుభ్రం చేయకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి కాలువలు నుండి బజార్లలో నీళ్లు పారుతున్నాయి. దీంతో దోమల బెడద పెరిగి, మరోపక్క దుర్వాసనతో ప్రజలు అల్లాడిపోతున్నారు. పట్టణంలోని పెండేకంటి నగర్, బీసీ కాలనీ, తెలుగు పేట, కొండపేట తదితర ప్రాంతాలలో కాలువల్లో చెత్తాచెదారం పేరుకుపోయి దోమలకు ఆవాసంగా మారింది. గ్రామ పంచాయతీ సిబ్బంది నెలల తరబడి మురికి కాలువలను శుభ్రం చేయించకపోవడంతో చెత్తాచెదారం పేరుకుపోయి సిసి రోడ్లపై మురుగునీరు పారుతుంది. దీంతో దోమల వృద్ధి పెరిగి ప్రజలను రోగాల బారిన పడేస్తున్నాయి. అధికారులు స్పందించి మురికి కాలువలను శుభ్రం చేయించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

నెలల తరబడి కాలువలను శుభ్రం చేయడం లేదు

మా కాలనీలో నెలల తరబడి మురికి కాలువలను శుభ్రం చేయడం లేదు. కాలువల్లో మురుగు పేరకపోయి దుర్వాసన వస్తోంది. భరించలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నాం. అధికారుల దృష్టికి తీసుకెళ్లినా కాలువలను శుభ్రం చేయించడం లేదు. అధికారులు వెంటనే స్పందించి కాలువలను శుభ్రం చేయించాలి.

- ఎస్.సురేష్, కొండ పేట, బనగానపల్లె.

దోమల బెడదతో అల్లాడుతున్నాం

కాల్వలను శుభ్రం చేయక పోవడంతో మురుగునీరు రోడ్లపై పారుతుంది. దోమలు విపరీతంగా పెరిగి అల్లాడి పోతున్నాం. గ్రామ పంచాయతీ సిఇబ్బంది నెలల తరబడి కాలువలను శుభ్రం చేయక పోవడంతో కాలువల్లో చెత్తాచెదారం పేరుకు పోతోంది. అధికారులు స్పందించి కాలువలు శుభ్రం చేయించి దోమల బెడద నుండి, దుర్వాసన నుండి కాపాడాలి.

- దాసరి జక్కన్న రాంభూపాల్ నగర్, బనగానపల్లె.

వికలాంగులకు ట్రై సైకిళ్లను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే బిసి

వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే బీసీ జనార్ధన్ రెడ్డి పది మంది వికలాంగులకు ట్రై సైకిళ్లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ రాజకీయాలకతీతంగా, పదవుల్లో ఉన్నా లేకున్నా ప్రతి నిత్యం తన నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకుంటున్నట్లు తెలిపారు. సొంత డబ్బుతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నట్లు తెలిపారు. బాబు ష్యూరిటీ భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గ్రామాల్లో తిరిగినప్పుడు ట్రైసైకిళ్ల లేక వికలాంగులు ఇబ్బందులు పడుతుంటే వారికి ట్రై సైకిళ్ళ ఇస్తానని మాట ఇచ్చానని, అందులో భాగంగా నియోజకవర్గంలోని వికలాంగు లందరికీ ట్రై సైకిళ్ళను పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

పదో తరగతి విద్యార్థులు ఉచిత ప్రయాణాన్ని వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-డోన్

ఈ నెల 18వ తేదీ నుండి 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవా లని ఆర్‌టిసి డోన్ డిపో మేనేజర్ ఎం.శశిభూషణ్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్థులు వారి హాల్ టికెట్‌పై వారు ఉన్న చోటు నుండి పరీక్ష కేంద్రం వరకు ఆర్టీసీ పల్లె వెలుగు బస్సులలో ఉచిత ప్రయాణం చేయవచ్చని, తిరిగి పరీక్షా కేంద్రం నుండి ఉన్న చోటికి ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణ సేవలను 10వ తరగతి పరీక్ష రాసే విద్యార్థులు ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు.

మాట్లాడుతున్న డిపో మేనేజర్

డోన్ అభివృద్ధే మా ఆకాంక్ష : చైర్మన్

ప్రజాశక్తి-డోన్ : డోన్ అభివృద్ధే మా ఆకాంక్ష అని డోన్ మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్ నుంచి గవర్నమెంట్ ఐటిఐ వరకు 45 లక్షల రూపాయలతో డ్రెయిన్స్, మహాలక్ష్మి హాస్పిటల్ సమీపంలో ఉన్న మున్సిపల్ పార్కులో 10 లక్షల రూపాయలతో కేఫ్ టెరియాలను మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డోన్ పట్టణాన్ని సుందరీకరంగా తీర్చిదిద్దామన్నారు. రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్ రెడ్డి సహకారంతో డోన్‌లో జరిగిన అభివృద్ధి శాశ్వతంగా ఉండిపోతుందన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి వాగ్దానాలను మూడు సంవత్సరాలలో డోన్ మున్సిపాలిటీ తరపున పూర్తి చేసామన్నారు. డోన్ పట్టణంలో పది కోట్ల రూపాయలతో ఒక సంవత్సరంలో రోడ్లు, కాలువలు, కల్వర్టులు వేయడం ఎంతో సంతృప్తిగా ఉందని తెలిపారు.

శిలా ఫలకాన్ని ఆవిష్క రిస్తున్న మున్సిపల్ చైర్మన్ సప్తశైల రాజేష్

రైతుల అభివృద్ధే వైసిపి ధ్యేయం

- రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

ప్రజాశక్తి - పాములపాడు

రైతుల అభివృద్ధే వైసిపి ధ్యేయమని ఆ పార్టీ రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నందికొట్కూరు ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ దారా సుధీర్‌లు అన్నారు. శనివారం పాములపాడు మండలం ఇస్కాల గ్రామంలో వేంపెంట సింగిల్ విండో సొసైటీ వారి ఎరువుల గోదాము(గోడౌన్)ను వారు ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ వైసిపి గత ఐదు సంవత్సరాలలో రైతులకు అన్ని విధాలా దేశంలో ఎక్కడలేని విధంగా రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులను పంపిణీ చేస్తూ, గోదాముల నిర్మించినట్లు తెలిపారు. రైతులకు రైతు భరోసా, సబ్సిడీ, పంట బీమా అందించామన్నారు. రైతులు మళ్లీ జగనన్నను దీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వేంపేట సింగిల్ విండో సొసైటీ చైర్మన్ మచ్చ పెద్ద వెంకటస్వామి, వైసీపీ మండల అధ్యక్షులు జి రామలింగేశ్వర్ రెడ్డి, జెఎస్‌సి–6 కన్వీనర్ నాగరాజు, మద్దూర్ సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, వైసిపి మండల కార్యదర్శి మధుసూదన్ రావు, మండల ఉపాధ్యక్షులు మాలిక్ బాషా, మండల నాయకులు విజయ సింహారెడ్డి, చౌడయ్య, ఎల్వి రమణారెడ్డి, ప్రతాపరెడ్డి, బాలేశ్వర్ రెడ్డి, వెంకటేశ్వర రెడ్డి, ఆర్ఎస్ఆర్ గోపాల్, సర్పంచులు కోట్ల చంద్రారెడ్డి, రామస్వామి, వరప్రసాద్ రావు, చింతల నారాయణ, సొసైటీ డైరెక్టర్ గోపాల్ మౌలాలి, నాయకులు అంబయ్య, బంగారం మౌలాలి, మహమ్మద్ గని, భూషణం, కమలాకర్, యూత్ నాయకులు చరణ్, పుల్లయ్య, బాలు నాయక్, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

గోడౌన్‌ను ప్రారంభిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, దారా సుధీర్

సంక్షేమ పథకాల పోస్టర్లు తొలగింపు

ప్రజాశక్తి - ఆత్మకూర్ : కేంద్ర ఎన్నికల కమిషన్ ఎన్నికల కోడ్ శనివారం ప్రకటించిన వెంటనే పట్టణంలోని ప్రభుత్వ కార్యాలయంలో ఉన్న రాష్ట్ర ముఖ్యమంత్రి పోస్టర్లను, వివిధ సంక్షేమ పథకాలతో వేసిన పోస్టర్లను సంబంధిత అధికారులు తొలగించారు. ఎంపిడిఒ కార్యాలయంలో ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించిన కరపత్రాలను, ఇతర సామాగ్రిని అధికారులు తీసివేయించారు. పట్టణంలోని ప్రధాన వీధుల్లో ఉన్న ఫ్లెక్సీలను శనివారం రాత్రి తొలగించేందుకు మునిసిపాలిటీ కార్మికులు సిద్ధమయ్యారు. ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో ఇతర పార్టీలకు చెందిన ఫ్లెక్సీలతో పాటు అక్కడక్కడ ఉన్న పార్టీల జెండాలను కూడా తొలగించేందుకు అధికారులు సిద్ధమయ్యారు.

మూకుమ్మడిగా వచ్చే పార్టీలను నమ్మకండి : వైసిపి

ప్రజాశక్తి - కొత్తపల్లి

త్వరలో జరగనున్న ఎన్నికల్లో మూకుమ్మడిగా వచ్చే పార్టీలను ప్రజలు నమ్మొద్దని వైసిపి రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి, నియోజకవర్గ సమన్వయ కర్త దారా సుధీర్ అన్నారు. శనివారం కొత్తపల్లిలో మల్టీపర్పస్ గోదాములను నాగంపల్లి సొసైటీ చైర్మన్ గౌరు జనార్దన్ రెడ్డి, సీఈఓ కోటీ ఆధ్వర్యంలో వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపల్లిలో రూ.1.10 కోట్ల వ్యయంతో మల్టీపర్పస్ గోదాములను ప్రారంభించడం రైతులకు శుభసూచకమన్నారు. వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్ననే సీఎం చేసుకుంటే సంక్షేమం, అభివృద్ధి నిరంతరం కొనసాగుతాయని తెలిపారు. కార్యక్రమంలో జెడ్పిటిసి సోమల సుధాకర్ రెడ్డి, వైసిపి మండల కన్వీనర్ కె.సుధాకర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సింగారం వెంకటరమణ (రంగ), జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ నాగ ఎల్లయ్య, కో–ఆప్‌గ్రేడ్ మెంబర్ మహమ్మద్ గౌస్, నాగంపల్లి సొసైటీ మెంబర్ అచ్చిరెడ్డి, కొలనుభారతి చైర్మన్ వెంకటనాయుడు, సర్పంచులు మశమ్మ, బాల ఎల్లయ్య, మారెన్న, ఎంపీటీసీలు స్రవంతి, బాలరాజు, శివన్న, ఆలీబాషా, మాజీ వైస్ ఎంపీపీ మహబూబ్ బాషా, నాగంపల్లి సొసైటీ మాజీ చైర్మన్ రామసుబ్బారెడ్డి, కొత్తపల్లి మాజీ ఎంపీటీసీ శ్రీనివాసరెడ్డి, నాయకులు చింతమాను శ్రీనివాసులు యాదవ్, పరశురాముడు, లింగారెడ్డి, ఏసేవు, కలిముల్లా, బషీర్. కె.లోకేశ్వరరెడ్డి, నారాయణరెడ్డి, మునిరంగ, రవీంద్రారెడ్డి, రమేష్ బాబు, నందీశ్వరరెడ్డి, కృష్ణ, మాబాషా, రామకృష్ణ, రహంతుల్లా, మున్నా, నాగన్న, రామలింగారెడ్డి, లోకేశ్వరరెడ్డి, నంద్యాల ఉస్మాన్, చెన్నయ్య, జయన్న, రైతులు పాల్గొన్నారు.

ప్రారంభిస్తున్న బైరెడ్డి సిద్ధార్థ రెడ్డి

కాలువ నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపీటీసీ సభ్యులు

డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ

ప్రజాశక్తి - బనగానపల్లె

పట్టణంలోని అవుకు మెట్ట అర్బన్ కాలనీలో డ్రెయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి అదేశాల మేరకు ఎంపీటీసీ పోలూరు వెంకటసుబ్బయ్య, మాజీ ఎంపిటిసి ఈసారి ఎల్లయ్య, 5వ సచివాలయం కన్వీనర్ పోలూరు కృష్ణ తదితరులు శనివారం భూమి పూజ చేసి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రూ. 20 లక్షల వ్యయంతో డ్రెయినేజీ నిర్మాణానికి భూమి పూజ నిర్వహించినట్లు తెలిపారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కాలనీలో పర్యటించినప్పుడు కాలనీవాసులు డ్రెయినేజీ నిర్మించాలని కోరారని, ఈ మేరకు పనులు ప్రారంభించినట్లు చెప్పారు. డ్రెఃయినేజీ పూర్తయితే కాలనీవాసుల ప్రధాన సమస్య తొలగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి కృష్ణ, ఈవో ఖలీల్ భాషా, వైసిపి నాయకులు పుల్లారెడ్డి, యాదయ్య, కిషోర్, సత్తార్, అంగడి షబ్బీర్, నాగార్జున, సత్యనారాయణ, వై.రవి తదితరులు పాల్గొన్నారు.

అవగాహనతోనే సైబర్ నేరాల నియంత్రణ

ప్రజాశక్తి - పాణ్యం : సైబర్ నేరాల నియంత్రణ పూర్తి అవగాహనతోనే జరుగుతుందని నంద్యాల సైబర్ సెక్యూరిటీ సిఐ సిఎం రాకేష్ తెలిపారు. సైబర్ నేరాల నియంత్రణపై సిఎస్ఈ విభాగం ఆధ్వర్యంలో శనివారం ఆర్జీఎం ఇంజనీరింగ్ కళాశాలలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్షణికావేశానికి గురి కాకూడదన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని మంచికే ఉప యోగించాలన్నారు. సైబర్ నేరాలు నంద్యాల జిల్లాలో రోజుకు 100 కేసులు నమోదవుతున్నాయని తెలిపారు. సెల్‌ఫోన్‌లో ఉద్యోగాలు ఇస్తామని, ఎక్కువ లాభాలు పొందే పెట్టుబడి పెట్టాలని, తక్కువ ధరకు వస్తువులు పొందవచ్చన్న ప్రకటనలతో ఎక్కువ మోసపోతున్నారన్నారు. ఉత్తర ఈశాన్య భారతంలోని వ్యక్తులు ఎక్కువగా మోసాలు చేస్తున్నారన్నారు. సైబర్ నేరాల బాధితులు 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు వెంటనే ఫోన్ చేసి సైబర్ నేరాల నియంత్రణకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఓడి డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ రంగస్వామి, ఈఎస్‌టిఈ అడ్వైజర్ అన్నపూర్ణ, సైబర్ సెక్యూరిటీ సిబ్బంది సుబ్బరాయుడు, ఈశ్వర్, నీరజ, రఘు పాల్గొన్నారు.

కెజిబివిలో 6 తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు

ప్రజాశక్తి - రుద్రవరం

రుద్రవరంలోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో 6వ తరగతి, ఇంటర్ ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు ప్రిన్సిపల్ లక్ష్మీదేవి తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ఏప్రిల్ 11వ తేదీ లోపల ఆన్లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలన్నారు. పేద ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనార్టీ బిపిఎల్ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. ఆన్లైన్ దరఖాస్తులు మాత్రమే పరిగణలోకి తీసుకుంటామని, మరిన్ని వివరాలకు కస్తూర్బా విద్యాలయంలో సంప్రదించాలన్నారు.

జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కారం

ఆళ్లగడ్డ : పాల్గొన్న ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్‌వివిఎస్ మురళి కృష్ణ

ప్రజాశక్తి - ఆళ్లగడ్డ

పట్టణంలోని కోర్టు ఆవరణంలో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్‌లో మొత్తం 44 కేసులు పరిష్కారం చేయడంతో పాటు రూ. 27 లక్షల 78 వేల 587 పరిహారం కల్పించామని ఐదవ అదనపు జిల్లా జడ్జి, మండల న్యాయ సేవా సంఘం అధ్యక్షులు ఆర్‌వివిఎస్ మురళి కృష్ణ తెలిపారు. మొత్తం మూడు బెంచ్‌లను ఏర్పాటు చేసినట్లు వారు తెలిపారు. మొత్తం కేసులలో క్రిమినల్ కేసులు 29, ఈపిలు 8, మోటర్ యాక్సిడెంట్ కేసులు ఆరు, ఒక సివిల్ తగాదాను పరిష్కరించినట్టు చెప్పారు. సీనియర్, జూనియర్ న్యాయమూర్తులు యస్.శైలజ, యస్.అబ్దుల్ రెహమాన్‌లు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్ అవకాశాన్ని వినియోగించుకున్న కక్షిదారులందరికీ, న్యాయవాదులు, పోలీస్ సిబ్బందికి ఆయన అభినందనలు తెలిపారు. **బనగానపల్లె :** పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నిర్వహించిన మెగా లోకాదాలతో 28 కేసులు పరిష్కారం అయినట్లు జూనియర్ సివిల్ జడ్జి కిషోర్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక సివిల్ దావాకు సంబంధించి రూ.3 లక్షల 70 వేలు, 2 భరణం కేసులకు రూ. 2 లక్షల 50 వేలు, ఒక చెక్ బౌన్స్ కేసు సంబంధించి రూ. 2 లక్షల 50 వేలు, 13 క్రిమినల్ కేసులు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఇచ్చిన రుణాలు, ఫ్రీ లిటిగేషన్ 5 కేసులు గాను రూ. 3 లక్షల 48 వేలు పరిష్కారమైందన్నారు. భారత్ సంచార్ నిగం లిమిటెడ్ సంబంధించి 6 ఫ్రీ లిటిగేషన్ కేసుల కింద రూ. 12 వేలు రికవరీ అయినట్టు తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్లు ఎం.రఘురామిరెడ్డి, న్యాయవాది తులసీశ్వరమ్మ, నరసింహారెడ్డి, విక్రం సింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు. **ఆత్మకూర్ :** ఆత్మకూరు పట్టణంలోని కోర్టు ఆవరణలో జరిగిన జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమంలో 32 కేసులు పరిష్కారం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని సీనియర్ సివిల్ జడ్జి వి వెంకటేశ్వరరావు, ఇన్చార్జి జూనియర్ సివిల్ జడ్జి ఆదినారాయణ ఆధ్వర్యంలో నిర్వహించారు. 20 క్రిమినల్ కేసులు, 10 సివిల్ కేసులు, 1 మెయింటెనెన్స్, 1 ఫ్రీ లిటిగేషన్ కేసు పరిష్కారం అయ్యాయి. కార్యక్రమంలో న్యాయవాదులు మాణిక్యరావు, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. **నందికొట్కూరు టౌన్ :** నందికొట్కూరు పట్టణంలోని కోర్టు ఆవరణంలో సీనియర్ సివిల్ జడ్జి ఇందిరా ప్రియదర్శిని ఆధ్వర్యంలో నేషనల్ లోక్ అదాలత్, లీగల్ అవేరనెస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నేషనల్ లోక్ అదాలత్ నందు 44 కేసులు పరిష్కారమైనట్లు తెలిపారు. 44 కేసులకు సంబంధించి రూ.8 లక్షల 48 వేల 510 పరిష్కారం అయినట్లు తెలిపారు. కార్యక్రమంలో జూనియర్ సివిల్ జడ్జి వందన, బార్ సెక్రెటరీ శరభయ్య, అడ్వకేట్ మద్దయ్య, సోషల్ వర్కర్ శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

బనగానపల్లె : కక్షి దారుల తో మాట్లాడుతున్న జడ్జి

ఆత్మకూరు : కార్యక్రమంలో పాల్గొన్న సీనియర్ సివిల్ జడ్జి వెంకటేశ్వరరావు

బీమా తక్షణసాయం అందజేత

ప్రజాశక్తి - చాగలమర్రి

చాగలమర్రి పట్టణంలోని 5వ సచివాలయం 17వ వార్డు పరిధిలోని మట్టా తిమ్మయ్య (32) ఈ నెల 13న అనారోగ్యంతో మృతి చెందడంతో ఆయన భార్య వరలక్ష్మికి వైఎస్సార్ బీమా తక్షణ సహాయం కింద రూ.10 వేలు గ్రామ సర్పంచి తులసమ్మ, ఇన్‌చార్జ్ ఈఓ నాగమణిలు శనివారం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్సార్ బీమా చేసిన వారు సహజ మరణం చెందితే లక్ష రూపాయలు ప్రభుత్వం అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఇబ్రహీం, ఎంపిటిసి ఫయాజ్, వైసీపీ నాయకులు ఖాధర్ బాష, షేక్షావలి, వెల్ఫేర్ అసిస్టెంట్ సుజాత, సచివాలయ కార్యదర్శి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

భీమా సహాయాన్ని పంపిణి చేస్తున్న సర్పంచ్

ప్రజలకు కరపత్రాల ద్వారా అవగాహన కల్పిస్తున్న కోట్ల నివేదిత రెడ్డి

నాన్న గెలుపే లక్ష్యం : కోట్ల నివేదిత రెడ్డి

ప్రజాశక్తి - డోన్ : డోన్ నుండి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న మా నాన్న కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని కోట్ల నివేదిత రెడ్డి అన్నారు. శనివారం డోన్ పట్టణంలోని కోట్ల విజయభాస్కర్ రెడ్డి నగర్, వైయస్ నగర్ వార్డులలో ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వార్డులో ఇంటింటికి తిరుగుతుంటే ప్రజలు ఎన్నో సమస్యలు చెబుతున్నారని తెలిపారు. వైసీపీ ప్రభుత్వంలో వార్డులలో మౌలిక సదుపాయాలు కల్పించలేదని విమర్శించారు. ఎన్నికలలో కోట్ల సూర్య ప్రకాశ్ రెడ్డిని గెలిపించాలని కరపత్రాలను పంపిణీ చేస్తూ కోరారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి కెవి.పణిరాజ్, ఓబులాపురం శేషిరెడ్డి, మర్రి రమణ, ఎరుకల చెరువు శివ, మర్రిమని, ఓం ప్రకాష్, రజనీ, దిలీప్ రెడ్డి, భాష్యం శ్రీధర్ గౌడ్, రవి, అజీజ్, ఖదీర్, వెంకటేష్, జనసేన నాయకులు బ్రహ్మం, బిజెపి నాయకులు ఆర్మీ రామయ్య తదితరులు పాల్గొన్నారు.

బాధిత మహిళకు ఆర్థికసాయం

ప్రజాశక్తి - బండి ఆత్మకూర్

మండలంలోని పార్నపల్లి గ్రామానికి చెందిన కడపటింటి మార్తమ్మ గుడిసె కాలిపోయి సర్వం కోల్పోవడంతో ఏ కోడూరు క్లస్టర్ సిసి వెంకటసుబ్బయ్య, శిరోమణి స్వయం సహాయక సభ్యులు శనివారం ఆర్థికసాయం అందజేసి ఆదుకున్నారు. 50 కేజీల బియ్యం, ఐదు కేజీల కందిపప్పు, ఐదు కేజీల వంటనూనె, రూ.1500 నగదు అందజేశారు. ఈ సందర్భంగా సిసి మాట్లాడుతూ స్వయం సహాయక గ్రూప్ సభ్యులను ప్రమాద సమయాలలో ఆదుకొని వారికి కొంత చేయూతనందించడంతో కొంత ఊరట లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో స్వయం సహాయక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

వైసిపి అభ్యర్థుల ప్రకటనపై పార్టీ శ్రేణుల సంబరాలు

- శ్రీశైలం వైసిపి అభ్యర్థిగా శిల్పా చక్రపాణి రెడ్డి

ప్రజాశక్తి - ఆత్మకూర్

శ్రీశైలం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా తిరిగి శిల్పా చక్రపాణి రెడ్డిని ప్రకటించడంతో శనివారం స్థానిక పార్టీ కార్యాలయం వద్ద వైసీపీ శ్రేణులు భారీ ఎత్తున టపాసులు పేల్చుస్తూ ఆనందాన్ని వ్యక్తపరిచారు. ఈ సందర్భంగా వైసిపి నియోజకవర్గం సమన్వయకర్త శిల్ప భువనేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ తిరిగి శ్రీశైలం నియోజకవర్గంలో వైసీపీ ఎమ్మెల్యేగా శిల్పా చక్రపాణి రెడ్డి భారీ మెజార్టీ గెలవడం తథ్యమన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు విజయ్ చౌదరి. మారుబోతుల విజయ్. పువ్వాడి భాస్కర్. పాణ్యం పార్వతి. బోయ పార్వతి. వైసిపి పట్టణ అధ్యక్షులు సయ్యద్ మీర్. అంజాద్ అలీ, బండి మాబు తదితరులు పాల్గొన్నారు. **బండి ఆత్మకూర్ :** శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డికి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మళ్లీ టికెట్ ఇవ్వడంతో సంతజూటూరు గ్రామానికి చెందిన పార్టీ నాయకులు శివశంకర్, భూమా రఘునాథరెడ్డి, అశోక రెడ్డి, శంకర్ రెడ్డి, కృష్ణారెడ్డిలు స్థానిక బస్టాండ్ వద్ద టపాకాయలు పేల్చి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీశైలం నియోజకవర్గంలో రెండవసారి అత్యధిక మెజార్టీతో శిల్పా చక్రపాణి రెడ్డి విజయడంఖా మోగిస్తారని ధీమా వ్యక్తం చేశారు. వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

ఆళ్లగడ్డ వైసిపి అభ్యర్థిగా గంగుల బ్రిజేంద్రారెడ్డి

ఆళ్లగడ్డ : ఆళ్లగడ్డ అసెంబ్లీ వైసిపి అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే గంగుల బ్రిజేంద్రారెడ్డి పేరును ముఖ్యమంత్రి జగన్ శనివారం ఇడుపులపాయలో ఖరారు చేయడంతో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తల్లో ఆనందోత్సాహాలు చోటుచేసుకున్నాయి. గతంలో లాగా భూమా, గంగుల కుటుంబాల మధ్యనే ప్రధానంగా పోరు కొనసాగనున్నది. వైసిపి అభ్యర్థిగా గంగుల బ్రిజేంద్రారెడ్డి ఖరారు కావడంతో గత కొన్ని రోజులుగా కొనసాగిన ఊహాగానాలకు తెరపడింది. ఇప్పటికే ఆళ్లగడ్డ నియోజకవర్గంలో తెలుగుదేశం, వైసిపిలు ప్రచార జోరును పెంచాయి. శనివారం రాష్ట్రంలో ఎన్నికల షెడ్యూలు విడుదల కావడంతో ప్రచార హోరు మరింత పెరుగుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.

ఆళ్లగడ్డ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజకీయ ప్రస్థానం

బండి ఆత్మకూరు మండలం సంతజూటూరులో బాణా సంచా కాల్చుతున్న నాయకులు

ఎమ్మెల్యే గంగుల బిజెంద్రారెడ్డిని హైదరాబాదులోని ఉస్మానియా యూనివర్సిటీ అనుబంధ కళాశాలైన యూసఫ్ గూడాలోని మేరీస్ కాలేజీలో 2008లో బీకాం గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 2017లో వైసీపీలో చేరి రాజకీయ రంగ ప్రవేశం చేశారు. 2019లో జరిగిన ఎన్నికలలో 35,613 ఓట్ల భారీ మెజారిటీతో విజయం సాధించారు. ఈసారి మళ్లీ ఆయనకే టికెట్ రావడంతో మరోసారి అదృష్టాన్ని పరీక్షించుకోనున్నారు.